www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -234 గురువారం 27 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ఎయిరో స్పేస్..డిఫెన్స్ హబ్‌గా హైదరాబాద్

## సాఫ్రస్ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**అభివృద్ధిలో మరో మైలురాయి**

**ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**



**హైదరాబాద్ / నవంబర్ 26 ప్రజావినికిడి,**

సాఫ్రన్ సంస్థ తన ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ, ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా%ొ% బుధవారం హైదరాబాద్ జీఎంఆర్ ఎయిరోపార్క్ (ఎస్ఈజెడ్)లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ%ొ%హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు మిగతా 2లో...

# కృష్ణా జలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించం


**కృష్ణా జలాలపై హక్కును వదులుకోబోమని చంద్రబాబు స్పష్టం**

**జలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించేది లేదని వెల్లడి**

**కేంద్రం ముందు బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు ఆదేశం**

**వరద జలాలను మాత్రం సామరస్యంగా పంచుకోవడానికి సిద్ధమని ప్రకటన**

**జలవనరుల శాఖ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష**



అమరావతి,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జలాల కేటాయింపులపై ట్రైబ్యునల్ చేపట్టిన పునఃసమీక్షను అంగీకరించబోమని ఆయన తేల్చిచెప్పారు. అమరావతిలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కేంద్రం వద్ద రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అయితే, వరదల సమయంలో వచ్చే నీటిని మాత్రం సామరస్యపూర్వక వాతావరణంలో పంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## నేటి నుంచి నామినేషన్లు



**పారదర్శకంగా సర్పంచ్ ఎన్నికలు**

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు**

**అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు : ఎస్ఈసీ రాణికుముదిని**


## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

**తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.**

**ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్**

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్**

**తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు**



అమరావతి,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగామిగతా 2లో...

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

**విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు**

**ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది**

**తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**



హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరుమిగతా 2లో...



## రేవంత్ మిషన్ కమీషన్

**రూ.50 వేల కోట్ల విద్యుత్ స్కాం%ొ%ప్రయివేటీకరణ కోసమే కొత్త డిస్కం**

**బీజేపీతో కాంగ్రెస్ కుమ్మక్కు..కాదంటే విచారణ జరపండి : మాజీమంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్**నవంబర్ 26 :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిషన్ కమీషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. మొన్న దేశంలోనే పెద్ద భూకుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిందన్నారు. ఇప్పుడు రూ.50 వేల కోట్ల విద్యుత్ కుంభకోణానికి రేవంత్ సర్కారు రూపకల్పన చేసిందని చెప్పారు. ఆధారాలతో సహా బయటపెడుతున్నామని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.50 వేల కోట్ల మిగతా 2లో...

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

**కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్**

**టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన**

**18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ**



అమరావతి,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మిగతా 2లో...

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



## ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

**ఢిల్లీ సంవిధాన్ సదన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభ**

**ఆయా భాషల్లో ప్రచురించిన రాజ్యాంగ డిజిటల్ వర్షన్ విడుదల**



న్యూఢిల్లీ :**నవంబర్ 26 ప్రజావినికిడి,**

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కాశ్మీరీ, బోడో,మిగతా 2లో...

## దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

**కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం**

**అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు**

**19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం**

**రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్**

**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్**



**న్యూఢిలీనవంబర్ 26 ప్రజావినికిడి,**

దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్.మిగతా 2లో...

## మున్సిపాలిటీల విలీనం దారుణం

**అవినీతి అనకొండ సిఎం రేవంత్**

**మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆంర్**



**వరంగల్,నవంబర్ 26 ప్రజావినికిడి,**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది.మిగతా 2లో...

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జూవీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# రేవంత్ మిషన్ కమీషన్

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ కుంభకోణంలో దాదాపు 30 నుంచి 40 శాతం కమీషన్లు దండుకోబోతున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు ఏది మాట్లాడినా, ఏం చేసినా.. ఏది చెయ్యకున్నా దాని వెనుక ఒకే ఒక్క మిషన్ ఉంటుందనీ, అదే కమీషన్ అని అన్నారు. ఏ స్కీంను ఎలా పటిష్టంగా అమలు చేయాలి, ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి మంత్రివర్గం చర్చిస్తుందనీ, కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని మంత్రివర్గం స్కాంల గురించి ఆలోచన చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రివర్గం ఓ దండుపాళ్యం బ్యాచ్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉంటే, కాంగ్రెస్ పాలన బడా స్కాంలకు, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని అన్నారు. వాటాలు, పంపకాల్లో తేడా రావడంతో మంత్రులే బయటకు వచ్చి ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటున్నారని గుర్తు చేశారు. హెచ్‌ఐఎల్‌టీపీ విధానం సీఎం ఒక్కరి నిర్ణయ ం కాదనీ, మంత్రివర్గ ఉపసంఘానిది అని మంత్రులు మాట్లాడారని అన్నారు. ఈ స్కాంలలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులందరికీ వాటా ఉందన్నారు.

రామగుండం, పాల్వంచ, మక్తల్‌లో 800 మెగావాట్ల చొప్పున 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని హరీశ్‌రావు చెప్పారు. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ఎన్టీపీసీ, జెన్‌కోకు అవకాశం కల్పిస్తామనీ, ఏది తక్కువ వ్యయంతో నిర్మిస్తే దానికే అవకాశం ఇస్తామంటున్నారని అన్నారు. ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి రూ.12.23 కోట్ల ఖర్చు అవుతుందంటూ ఎన్టీపీసీ చెప్పిందన్నారు. అదే విధంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి రూ.14 కోట్లు ఖర్చవుతాయంటూ జెన్‌కో పేర్కొందని వివరించారు. ఎన్టీపీసీ, జెన్‌కో డీపీఆర్‌లు ప్రభుత్వం వద్ద ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతున్నదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక మెగావాట్ ఉత్పత్తికి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.8.63 కోట్లు, భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో రూ.9.74 కోట్లు, ఎన్టీపీసీలో రూ.12.23 కోట్లు ఖర్చయ్యిందని వివరించారు. కమీషన్లు దండుకోవడానికి జెన్‌కోకు రూ.14 కోట్లకు ఖరారు చేసే అవకాశముందన్నారు. ఒక్కో మెగావాట్‌కు రూ.5,600 కోట్ల చొప్పున 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్లు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు. రామగుండంలో ప్రాజెక్టు వ్యయం రూ.10,880 కోట్ల నుంచి రూ.15 వేల కోట్లకు పెరుగుతుందని అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రామగుండంలో రూ.నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు ఎన్టీపీసీ 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసిందని గుర్తు చేశారు. ఇంకా 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. దాని ఉత్పత్తి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా చేయొచ్చని అన్నారు. రేవంత్‌రెడ్డి అపరిచితుడు, చంద్రముఖిలా మారిపోతున్నారని చెప్పారు.

విద్యుత్‌ను అదానీ, అంబానీకి ఇచ్చేందుకు కుట్ర

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణ కోసమే కొత్త డిస్కం తెస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. పథకాల కోసం ఒక డిస్కం ఏర్పాటు చేస్తే లాభాలు వచ్చే డిస్కంలను అంబానీ, అదానీలకు ప్రయివేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతున్నదని అన్నారు. ఆదాయమే రాని డిస్కంల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం డైరెక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి యాక్షన్ చేస్తున్నారని అన్నారు. త్వరలో హైదరాబాద్ అండర్ గ్రౌండ్ కేబుల్ స్కాం, పంపుడ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ స్కాం బయటపెడుతామన్నారు. త్వరలో రేవంత్‌రెడ్డి చేసే ఇంటర్ స్టేట్ స్కాంను ఆధారాలతో సహా బయటపెడతామని చెప్పారు. తాము ప్రతిపక్షంగా ప్రజల తరుపున ప్రభుత్వ స్కాంలు, అన్యాయాలపై ప్రశ్నిస్తే తమపై విచారణలంటూ బెదిరిస్తున్నారని అన్నారు. ఈ స్కాంలపై అవసరమైతే బీఆర్ఎస్ న్యాయ పోరాటానికి సిద్ధమవుతుందని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాకుంటే ఈ స్కాంలపై విచారణ జరపాలనీ, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిరో స్పేస్..డిఫెన్స్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

. బెంగుళూరు-హైదరాబాద్ నగరాలను డిఫెన్స్, ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఎయిరోస్పేస్ రంగంలో, ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మతులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతోపాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. తెలంగాణపై ఎంతో నమ్మకంతో సాఫ్రన్ గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటరని సీఎం వివరించారు. ఈ ఫెసిలిటీ సెంటర్‌తోపాటు సాఫ్రన్‌కు చెందిన ఎం-88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాల్‌కు శంకు స్థాపన చేయటం హర్షనీయమని అన్నారు. భారత వైమానిక దళం, నావికా దళానికి ఇది ఎంతో ఉపయోగపడుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాఫ్రన్ దాదాపు రూ.1,300 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణు లు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. పెట్టుబడులను ఆహ్వానిం చడంతోపాటు పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అవలంభిస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న ఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచింద ని పేర్కొన్నారు. ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎయిరోస్పేస్ పార్కులు, ఎస్ఈజెడ్‌లు



ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయని తెలిపారు. ఎయిరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయని గుర్తుచేశారు. గత తొమ్మిది నెలల్లో ఎగుమతులు రూ.30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతు లను అధిగమిం చాయని తెలిపారు. ఎయిరోస్పేస్ రంగంలో తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందిందని చెప్పారు.

రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై తమ ప్రభుత్వం దృష్టి పెడుతోందని సీఎం చెప్పారు. నైపుణ్యాలను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దామని వివరించారు. ప్రపంచ దేశాల్లోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానా శ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వాని స్తున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. భారత లక్ష్యాలను చేరుకోవడంలో తెలంగాణ భాగస్వామిగా ఉండాలని ఆకాంక్షించారు. అదే క్రమంలో 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం వివరించారు. కార్యక్రమం లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈఓ, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫేన్ క్యూయెల్, జీఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జీఎం రావుతోపాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట

ప్రజల స్వాభి మానాన్ని కాపాడే ఎన్నో హక్కులను రాజ్యాంగం దేశ ప్రజలకు ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్టు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామని అన్నారు.

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది.పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.గత 18 నెలల కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిపడ్డారు.

అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# నేటి నుంచినామినేషన్లు

హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై ఆమె బుధవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, సీనియర్ అధికారులతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌ల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇచ్చిన అనంతరం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల వారీగా కేటాయించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా.. నోటీసు జారీ, రిటర్నింగ్ అధికారిచే వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శనలో వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఉపేక్షించరాదనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ముఖ్యంగా ఏజెన్సీ, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికలు, సజావుగా, స్వేచ్ఛగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో శాంతి భద్రతల డీజీ మహేశ్ భగవత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ**

సర్పంచ్ ఎన్నికల మొదటి విడతకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఉదయం గ్రామ పోలింగ్ అధికారి ఎన్నికల నోటీసు జారీ చేసిన తర్వాత వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి.

# మున్సిపాలిటీల విలీనం దారుణం

అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,:**అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సేవలో అగ్రగామి వాసవి క్లబ్

## హర్షం వ్యక్తం చేసిన భగవద్గీత పారాయణ కమిటీ సభ్యులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వాసవి క్లబ్ షాద్‌నగర్,వాసవి క్లబ్ వనిత షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వి.సి.గోల్డెన్ కే.సి.జి.ఎఫ్.ఇరుకుల రామకృష్ణ బుధవారం గుడ్ విల్ విజిట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి,సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.షాద్ నగర్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆర్యవైశ్య సంఘం షాద్‌నగర్ కోశాధికారి పోల శశిధర్ సౌజన్యంతో ఆర్థికంగా వెనుకబడిన యువతి వివాహానికి అవసరమైన పుస్తెమెట్టెలను ఇంటర్నేషనల్ అధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.అదేవిధంగా ? షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో దాతలు పలపట్ల పాండురంగం,దండు శ్రీనివాస్,ఎలుకుర్తి శ్రీనివాస్ సహకారంతో నిర్మించిన బస్సు షెల్టర్ను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రారంభించారు. షాబాద్ మండలం సర్దార్‌నగర్‌లో దాత బూర్గు జగదీశ్వర్, అతని కుమారులు రాఘవేందర్,సతీష్ ఏర్పాటు చేసిన మరో బస్సు షెల్టర్‌ను కూడా ఇరుకుల రామకృష్ణ ప్రారంభించారు. ఈశ్వర్ కాలనీ అమ్మవారి టెంపుల్ వద్ద సిమెంట్ టేబుల్‌ను అందించారు.

**పారాయణ కమిటీకి రూ.50 లక్షల స్థలం విరాళం**

షాద్‌నగర్ పట్టణంలోని రామ్ మందిర్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం జరిగింది. భగవద్గీత పారాయణ కమిటీకీ ఇచ్చిన మాట ప్రకారం వారికి షాద్‌నగర్ లో భవన నిర్మాణం కోసం దాతలు ఎలుకుర్తి నారాయణ,ఎలుకుర్తి శ్రీనివాస్ పద్మావతి కాలనీలో దాదాపు రూ.50 లక్షలకు పైగా విలువైన 215 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు.ఈ స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ద్వారా పారాయణ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ,డిసెంబర్‌లోగా పారాయణ భవన్ మొదటి దశ నిర్మాణం పూర్తి చేస్తే,నిర్మాణంలో 20 శాతం నిధులను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.వాసవి క్లబ్ షాద్‌నగర్,వనిత షాద్‌నగర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది రూపాయల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సేవలకు గాను భారత ప్రభుత్వం తమ క్లబ్‌ను ఉత్తమ సేవా క్లబ్‌గా గుర్తించి సేవ పురస్కారాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు.ఆర్యవైశ్యుల ద్వారా సేకరించిన ధనాన్ని సమాజాభివృద్ధికి వెచ్చిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా భగవద్గీత పారాయణ కమిటీ అధ్యక్షులు టి.స్వరాజ్ బాబు,కమిటీ సభ్యులు భవన నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.భవన నిర్మాణానికి ?దాతలు డాక్టర్ గుడిపాటి సురేష్%ు% నిర్మల దంపతులు భవన నిర్మాణానికి రూ. 1,11,000 విరాళం అందించారు.మరో దాత ?వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ అనంతం రూ.11,000 ఇస్తున్నట్లు హామీ ఇచ్చారు.అదేవిధంగా ?వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు సూరిశెట్టి నరసింహ గుప్త కూడా రూ.11,000 విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణతో పాటు డిస్టిక్ గవర్నర్ డాక్టర్ అనంతం,సెక్రటరీ సంతోష, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దొంతుపాడు రంగయ్య,సూరిశెట్టి నరసింహ గుప్తా, ఎలుకుర్తి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం,వనిత అధ్యక్షురాలు కల్వ మధుప్రియ,జోన్ చైర్మన్లు గుడిపల్లి వెంకటరమణ, కొండరమ, విజయలక్ష్మి, కార్యదర్శులు గుబ్బ సురేష్,స్వప్న కుమార్, కోశాధికారులు కొవ్వూరు నవీన్ కుమార్,స్రవంతి వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల సభ్యులు, ఆర్యవైశ్యులు, భగవద్గీత పారాయణ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ.ఎస్ సదన్ జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు..




**ప్రజావినికిడి,(సంతోష్ నగర్):** సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, అలాగే ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్‌లు స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే,ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవ్ చేస్తే%ా%నేరస్తులను నేరుగా న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామని పోలీసులు హెచ్చరించారు.

# అల్టిమేట్ స్నాప్ డ్రాగన్ 8ఎలైట్ జెన్ 5తో ఐక్యూ 15 ఆవిష్కరణ




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అత్యుత్తమ పనితీరుకు ప్రసిద్ధి చెందిన ఐక్యూ ఈరోజు తన ప్రీమియం ఫ్లాగ్లిప్ స్మార్ట్ఫోన్ ఐక్యూ 15ను ఆవిష్కరించింది. హార్డ్వేర్,సాఫ్ట్వేర్లో అత్యుత్తమ సామర్థ్యాలతో రూపొందించిన ఈ ఐక్యూ 15 మరింత వేగం, స్థిరత్వం, మల్టీటాస్కింగ్ సామర్థ్యం కోరుకునే యువ ప్రొఫెషనల్స్ కోసం రూపొందించారు.భారతీయ ఫ్లాగ్లిప్ ఫోన్లకు కొత్త ప్రమాణాలతో ఐక్యూ 15లో పరిశ్రమలోనే అత్యుత్తమమైన శామసాంగ్ 2కే ఎం14 ఎస్ఈఏడీ ఓఎస్ఈడీ డిస్ప్లేను అందించారు.ఇది ఆండ్రాయిడ్ స్మార్ట్ఫోన్లో తొలిసారి అందుబాటులోకి వస్తోంది. ఫోన్ 2600 నిట్స్ (హెచ్బీఎం) ప్రకాశంతో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్ప్లే ప్లేను అందిస్తుంది. 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్నెస్లో ఏ లోపలి లేదా బయటి వాతావరణంలో అయినా అత్యద్భుత స్పష్టతను ఇస్తుంది. పనితీరు విషయానికి వస్తే ఐక్యూ 15లో భారతదేశంలోనే వేగవంతమైన స్నాప్డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ప్రత్యేకమైన సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3ను ఉపయోగించారు.ఇది అసమానమైన వేగం, ఎఫిషెన్సీని అందిస్తుందనీ పేర్కొంది.

# భద్రతా ప్రమాణాల్లో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ ఆర్&బి శాఖ

**సురక్షిత నిర్మాణాలకు జాతీయ అవార్డు**

**సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి ఎన్ ఎస్ సి ఐ ప్రశంసలు**

**హర్షం వ్యక్తం చేసి, అధికారులను అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాల అమలులో విశేష ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రోడ్లు%-%భవనాల శాఖ (ఆర్%ు%బి) జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) ప్రకటించిన జాతీయ భద్రతా అవార్డును రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ ఎంపికైంది. వరంగల్ రంగంపేటలో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ,కార్మిక భద్రత చర్యలు సమర్థంగా అమలైనందుకు ఈ అవార్డు లభించింది.

ఎన్ ఎస్ సి ఐ పరిశీలనలో భాగంగా ప్రాజెక్టు అమలు విధానం, భద్రతా ప్రోటోకాల్‌లు, మానిటరింగ్ సిస్టమ్, ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను విశ్లేషించగా,రాష్ట్రం పాటించిన విధానం ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాల్లో భద్రత అత్యంత ప్రాధాన్యం పొందుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు వేగంగా పూర్తవడంతో పాటు నాణ్యత,భద్రత, స్థిరత్వం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో సుమారు ఒక కోటి చదరపు అడుగుల ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే,ప్రజా ప్రభుత్వం ఏర్పాటై నేను ఆర్ అండ్ బి శాఖ మంత్రి అయిన ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపుగా అదే స్థాయిలో కోటి చదరపు అడుగులు నిర్మాణాలు జరుగుతుండడం, ఆర్ అండ్ బి శాఖ పనితీరుకు నిదర్శనం.అని మంత్రి పేర్కొన్నారు. అధునాతన ఇంజినీరింగ్ పద్ధతులు, మానిటరింగ్,డిజిటల్ టెక్నాలజీల వినియోగం నిర్మాణాల్లో సమర్థవంతత పెంచుతుందని మంత్రి తెలిపారు.వేగం మాత్రమే కాదు భద్రత, నాణ్యత కూడా సమానంగా ఉండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అని తెలిపారు.

ఈ అవార్డుతో తెలంగాణ ఆర్ అండ్ బి శాఖ ప్రజా నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు అమలు చేసే ఉత్తమ ప్రభుత్వ శాఖల జాబితాలో నిలిచేలా కృషి చేసిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.నేడు ఢిల్లీలో ఆర్ అండ్ బి శాఖ తరుపున సి.ఈ రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అవార్డు అందుకోనుంది.

# ప్రజా ప్రభుత్వం లో ఆరు గ్యారంటీల సంగతేంటి

**ఇందిరమ్మ చీరలు కాదు అసెంబ్లీ ఎన్నికల్లో ముందు ప్రజలకు ఇచ్చినహామీల సంగతేమయింది**

**బిఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు,పెనుమల్లు రామకృష్ణారెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాను అన్న హామీలు ఎక్కడ**

**18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 ఎక్కడ,**

**గర్భిణీ స్త్రీల కోసం పెట్టిన న్యూట్రిషన్ కిట్ ఎక్కడ,**

**ఆడపిల్ల పుడితే 13 వేలు,**

**మగ పిల్లవాడు పుడితే 12 వేలు ఎక్కడ,**

**పసిబిడ్డల బాగోగు కోసం**

**ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్లు ఎక్కడ,**

**వితంతు మహిళలకు 4000 ఎక్కడ,**

**కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఏమయ్యింది,**

**విద్యార్థినులకు స్కూటీ లు ఎక్కడ,**

**పండుగలకు ఇచ్చే చీరలు ఇప్పుడు ఓట్ల కోసమా**

**రాష్ట్రంలో ప్రతి మహిళకు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలను బొంద పెట్టిన కాంగ్రెస్ ఓట్ల కోసం కొత్త డ్రామా**

**ప్రభుత్వం పై ధ్వజమెత్తిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి**



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 27,**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే అన్ని సంక్షేమ పథకాల ను రద్దుచేసి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి మహిళల ఓట్ల కోసం రేవంతన్న కానుక అని చెప్పి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలను ఇప్పుడు ఇచ్చి ఓట్ల రాజకీయం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి ప్రభుత్వం పై ద్వజమెత్తారు.అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు మహిళలకు అనేక వరాలు కురిపించి వారి ఓట్లతో గద్దెనెక్కినంక గతంలో వారికి వచ్చేటటువంటి అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసిందని అన్నారు.గత ప్రభుత్వం లో తెలంగాణా లో అతి పెద్ద సంప్రదాయబద్ధమైన బతుకమ్మ పండుగను అట్టహాసంగా ప్రజలు జరుపుకున్నారని కానీ ఈ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అవహేళన చేసిందన్నారు.సంవత్సరానికి ఒక సారి జరుపుకునే పండుగను గత ప్రభుత్వం అధికారికంగా నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకునేటట్లు ఏర్పాట్లు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం పండుగ రోజు సరైన లైటింగ్ కూడా ఏర్పాటు చేయలేకపోయిందన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ముందే మహిళలకు బతుకమ్మ చీరలు ఇచ్చి వారు పండుగను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేదని,కానీ ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు చీరలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిపోయి రెండుసార్లు వచ్చిన బతుకమ్మ పండుగకు కనీసం ఒక్క చీర కూడా ఇవ్వకపోగా ఇప్పుడు ఓట్ల కోసం చీరలు పంచి మహిళల మెప్పు పొందాలని ప్రయత్నం చేస్తుందని,అవికూడా గత ప్రభుత్వం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కెసిఆర్ చీరలు అందచేస్తే ఈ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల లో ఉన్న వారికే ఇచ్చి చేతులు దులుపుకోవడం శోచనీయమన్నారు.ఎన్నికలప్పుడు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ బ్యాంకు ఖాతాల్లో నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు 24 నెలలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదని 24 నెలలకు నెలకు ఇస్తామన్న 2500 ప్రకారం ప్రభుత్వం ప్రతీ మహిళకు ఇప్పటివరకు 60000 రూపాయలు బాకీ ఉన్నదని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ డబ్బులు వారి ఖాతాలో జమ చేసి ఓట్లు అడగాలన్నారు.గత ప్రభుత్వం ప్రపంచం లోనే ఎక్కడా లేనివిధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి పేరుతో లక్ష రూపాయలు వారికి ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకుందని అధికారంలోకి వస్తె లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని గొప్పాలు పలికిన ఈ ప్రభుత్వం ఎవరికి ఇచ్చిందో చెప్పాలన్నారు.మాతాశిశు మరణాల నివారణకై,తల్లీ బిడ్డల సంక్షేమానికై బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్,ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి సకల సౌకర్యాలు కల్పించి,మగ పిల్లవాడు పుడితే 12 వేలు,ఆడపిల్ల పుడితే 13 వేలు ఇచ్చి వారికి ఏ లోటు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈప్రభుత్వం వాటన్నింటినీ రద్దు చేసిందన్నారు.వితంతు మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అని ఆశచూపి ఇచ్చే 2000 రూపాయలను కూడా సమయానికి ఇవ్వటం లేదన్నారు.అంతేగాక చదువుకునే విద్యార్థినులకు స్కూటీ లు అని చెప్పి ఇంతకీ ఆ పథకం అతీగతీ లేదన్నారు.మహిళలకు వచ్చే అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ రోజు కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి కొత్తగా డ్రామాలు మొదలు పెట్టారని,ఒక్క మహిళలకే ఇన్ని రకాలుగా,వారికి వచ్చే సంక్షేమ పథకాల్లో కోత పెట్టి,ఈ రోజు కొత్తగా మీరేదో ఎన్నికల లో లబ్ధి పొందటానికి వేసే ఎత్తులు ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతారన్నారు.

# పంచాయితీ ఎన్నికల నిర్వహణ కోసం
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి..




## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి..

**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఆర్డీఓలు,ఎంపీడీఓ లు,ఎంపీఓలతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.నియమ నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తుచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు,సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని,పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను,ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు.

ఏదశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం,డబ్బు పంపకాలు,ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ,ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు,ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నరు.పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీరు, టాయిలెట్స్,ఫర్నీచర్,విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ, ఉపసంహరణ,పోలింగ్,కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్,నోడల్ అధికారులు,ఆర్డీఓలు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# దర్మవరం రోడ్డు
# ప్రయాణం ప్రమాదకరం



రోడ్డు పై నుండి లారీలను పంపిస్తున్న ఎస్సై కృష్ణ ప్రసాద్

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 27,**మండలం లోని దర్మవరం పట్టాల్యాండ్ ఇసుక క్వారీ మొదలైంది ఇంకా ఏముంది చెరుకూరు నుండి దర్మవరం ప్రయాణికుల అవస్థలు మొదలైనాయి అని వాహనదారుల అవేద చెందుతున్నారు బుధవారం సాయంత్రం ఇదే సంఘటన జరిగింది చెరుకూరు నుండి మొదలుకొని దర్మవరం వరకు అదే వరస కనపడింది. ప్రయాణికులకు పోవడానికి సందులేదు మరి వారు గమ్యం ఎలా చేరుకోవాలి అనే ప్రశ్న ప్రతీ ఒక్కరిలో మొదలైంది మరి దీనికి సమాధానం ఎవరు ఇస్తారు పట్టించుకునే నాదుడేలేరా మండల తాహాశీల్దార్ సొరవ తీసుకొని లారీలను నియంత్రించాలని వాహనదారులు కోరుచున్నారు.

చెరుకూరు నుండి దర్మవరం రోడ్డు లారీలతో నిండిపోయింది ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారు ఇది తెలుసుకున్న పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అక్కడికి చేరుకొని కొంతవరకు లారీలను పంపించి ట్రాఫిక్ క్లియర్ చెయ్యగలిగారు.



రోడ్డు మీదా లైన్ కట్టిన లారీలు...

# నకిలీ ఐఎఎస్ అవతారం : ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు

హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,**

ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యకిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఏసీగార్డ్స్‌లోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్ ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటలోని అపర్ణ ఔరా అపార్టుమెంట్‌కు మకాం మార్చాడు. నేర్చుకున్న ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్‌ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్‌ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు. గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. కసరత్తు చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్‌కాగా ప్రత్యేక ఆపరేషన్‌కు వెళుతున్నానంటూ హడావిడిగా జిమ్ నుంచి బయటికి వెళ్లేవాడు. ఈనేపథ్యంలో టీఎస్‌ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిదంటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్‌ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం
# చంపేసి పడేశారు

**ప్రజావినికిడి,(వికారాబాద్):**

గోనె సంచిలో వృద్ధురాలి శవం..మిస్సింగ్ అయిన వృద్ధురాలి ను హత్య చేసి సంచిలో కట్టి పాడుబడ్డ ఓ ఇంట్లో పడేశారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చేంగేమూల్ గ్రామానికి చెందిన రాములమ్మ గా గుర్తించిన పోలీసులు.

దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

## హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్



హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,** చెన్నై-హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.




## విశాఖ సాగర తీరంలో ఎంజాయ్ చేయాలనుకుంటే...

# ఈ బీచ్ కి వెళ్లాల్సిందే..



సీనియర్ జర్నలిస్ట్ ("కే పి")



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాలాలు ఏవైనా విశాఖ సాగరాన ప్రకృతి ప్రేమికులు సేద తీరాల్సిందే..విశాఖలో ఆర్కే బీచ్ లో అధిక శాతం సందర్శకులు ఉంటారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చి ఇక్కడ ఎంజాయ్ చేసుకుంటారు. విశాఖ సాగర తీరంలో చాలా చల్లగా ఉంటుంది. విశాఖపట్నం పర్యాటకులు ఎవరు వచ్చినా ముందుగా ఆర్కే బీచ్ ను సందర్శించే వివిధ ప్రాంతాలకు వెళ్ళడం జరుగుతుంది. ఈ ఆర్కే బీచ్ లో స్నానాలు చేసేందుకు మంచి సదుపాయాలు ఉండడంతో అధిక శాతం ఇక్కడికిరావడం జరుగుతుందని పర్యాటకులు అంటున్నారు. విశాఖపట్నం బస్ స్టేషన్ నుండి ప్రతి ఐదు నిమిషాలు ఒకసారి ఆర్కే బీచ్ కి బస్సులు రావడం జరుగుతుంది. ఆర్కే బీచ్ అంటే విశాఖపట్నంలో ఎంతో ఫేమస్. ఆర్కే బీచ్ అతి సమీపంలో చూడదగ్గ ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. టియు 142 యుద్ధ విమానం, జలాంతర్గామి గోవా తలపించే విధంగా కొబ్బరి చెట్లు,ఆర్కే బీచ్ కి అతి సమీపంలో రకరకాల చేపలు ఉండే ఫిషింగ్ హార్బర్ ఇవన్నీ సందర్శించవచ్చు. విశాఖపట్నం సిటీకి ప్రతి సమీపంలో ఈ ఆర్కే బీచ్ ఉంటుంది. సాయంత్రం అయితే చాలు నగరంలోని పిల్లలు, పెద్దలు అందరూ కూడా బీచ్ కి వెళ్లి సరదాగా సేద తీరటం జరుగుతుంది.సిటీకి అది సమీపంలో ఉన్నఈ ఆర్కే బీచ్ సందర్శించి తదుపరి మిగతా పర్యాటక ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. వేసవికాలం వచ్చిందంటే సాయంత్రం సరదాగా స్నానాలు చేసేందుకు అధిక శాతం ఇక్కడికే రావడం జరుగుతుంది. ప్రతిరోజు ఇక్కడ శుభ్రపరచడం జరుగుతుంది.లోతట్టు ప్రాంతాల్లో ఈత నిషేధం అంటూ ఇక్కడ బోర్డులు కూడా ఉంటాయి. ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం సంభవిస్తే లైఫ్ గాడ్ రక్షించడం కూడా జరుగుతుంది.ఇన్ని సదుపాయాలు ఉన్న ఆర్కే బీచ్ కి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తు వెళ్తుంటారు. ప్రస్తుతానికి నేను నా మిత్రులు కూడా వైజాగ్ ఆర్కే బీచ్ లో అలా సేద తీరుతూ ఉన్నాం..





## అమీనాబాద్ గ్రామపంచాయతీ రిజర్వేషన్ ఖరారు

**అనంతగిరి: నవంబర్ 26 ప్రజావినికిడి,**
అమీనాబాద్ గ్రామపంచాయతీ రిజర్వేషన్లు అధికారికంగా ఖరారైనట్లు పంచాయతీ కార్యదర్శి నరేష్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాన్ని సర్పంచ్ పదవి మహిళా జనరల్ కేటగిరీగా నిర్ణయించినట్లు వెల్లడించారు.అలాగే పంచాయతీకి చెందిన పది వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ఇలా ఖరారు అయ్యాయి.(1వ వార్డు –జనరల్) (2వ వార్డు బీసీ– జనరల్) (3వ వార్డు – జనరల్) (4వ వార్డు –జనరల్ మహిళ) (5వ వార్డు –జనరల్ మహిళ)( 6 వ వార్డు –జనరల్) (7వ వార్డు –బీసీ జనరల్. ) (8వ వార్డు –బీసీ మహిళ) (9వ వార్డు –ఎస్సీ మహిళ. ) (10వ వార్డు –ఎస్సీ జనరల్)..రిజర్వేషన్ జాబితా విడుదల ఇలా ఉన్నాయి. ఓటర్ మహాశయులు ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని, ఎన్నికలు సజావుగా ఒక మంచి వాతావరణం లో జరిగేలా ప్రవర్తించాలని కోరారు

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా



**అనంతగిరి: నవంబర్ 26 ప్రజావినికిడి,**
బుధవారం వసంతాపురం గ్రామపంచాయతీ పరిధిలోని తెల్లబండ తండా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం వసంతపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన గురుస్వామి బెజవాడ శ్రీనివాస్ భక్తులకు ఇరుముడి కట్టి ఆశీర్వదించారు.ఈ వేడుకలో గురుస్వామి, కొండపల్లి వాసు రామారావు, రవి, సోమ్లు, రాంమూర్తి సహా అయ్యప్ప మాలదారణ స్వాములు, బంధువులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, శరణుల నినాదాలతో ఆలయ ప్రాంగణం భక్తిరసమయంగా మారింది.


## ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి సుకన్య యోజన పాస్‌బుక్ అందజేత




**నవంబర్ 26 ప్రజావినికిడి,**అనంతగిరి మండలంలోని గోంద్రియాల గ్రామంలో ఆడపిల్ల జననం సందర్భంగా గ్రామస్థులు స్వయంగా చేపట్టిన 'మా ఊరు మహాలక్ష్మి' కార్యక్రమం గ్రామానికి స్ఫూర్తిదాయకంగా మారింది. నూతన సంవత్సరం కానుకగా 2025 నుంచి, గ్రామంలో ఆడపిల్ల పుడితే ఆమె పేరుతో పోస్ట్ ఆఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన కింద ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవడం సంప్రదాయంగా కొనసాగుతోంది.బుధవారం గ్రామంలో మూడవ బేబీగా పుట్టిన చిన్నారి ఆయన్షిక తల్లిదండ్రులు ు గోపి (లేట్) మరియు లక్ష్మీ ప్రసన్న ు కు రూ. 89,450/– సొమ్ముతో సుకన్య యోజన పాస్‌బుక్‌ను అనంతగిరి అంగన్‌వాడీ సూపర్వైజర్ రజిని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆడపిల్ల పుట్టడం అదృష్టంగా భావించే విధంగా గ్రామస్థులు చక్కటి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆడపిల్ల భవిష్యత్ భద్రత, విద్య, అభివృద్ధి కోసం ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.తండ్రి లేని చిన్నారి కోసం గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు భారీగా కానుకలు అందించడం హృదయపూర్వక స్పందనకు గురైంది. గ్రామం మొత్తం ఈ పసిబిడ్డకు అండగా నిలవడాన్ని సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ఈ కార్యక్రమంలో మా ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అదరగొట్టిన 'మాక్ అసెంబ్లీ'










అమరావతి, **నవంబర్ 26 ప్రజావినికిడి,**
చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చిందిమిగతా 2లో...

నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ–అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత–సోషల్ మీడియా నియంత్రణ బిల్లు–2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం–2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

### 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు -నారా లోకేష్ సంచలన నిర్ణయం

అమరావతి, **నవంబర్ 26 ప్రజావినికిడి,**
తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో–ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు.




అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో–ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు.

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

**నవంబర్ 26 ప్రజావినికిడి,**
గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు




జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్దం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.
పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.
తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# పవన్ సీరియస్.. నేనేమైనా సీఎంనా?

**నవంబర్ 26 ప్రజావినికిడి,**
అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటన ఆసక్తికరంగా సాగుతోంది. సముద్ర పోటుతో శంకరగుప్తం డ్రైన్ ఉప్పు మయంగా మారిపోవడం, కొబ్బరి రైతులకు తీవ్ర నష్టం వస్తుండటాన్ని పవన్ గమనించారు. కొబ్బరి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో పవన్ పర్యటన సాగింది. రైతుల సమస్యలను తెలుసుకున్న పవన్ పరిష్కారానికి ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి మరచిపోయారని, ఓట్లు కోసమో హడావుడి చేయడానికో తాను ఇక్కడికి రాలేదని చెప్పారు. కోనసీమ రైతాంగం గళం అవుతానని హామీ ఇచ్చారు. రైతులకు వరాలు ఇవ్వడానికి తాను సీఎం కాదని, ఆయన దృష్టికి సమస్యలు తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. డిసెంబరు రెండో వారంలో మళ్లీ వస్తానని కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. ఇక రైతుల సమస్యలను తెలుసుకుంటున్న క్రమంలో కొందరు అధికారులపై పవన్ సీరియస్ అయ్యారు. రైతులకు అండగా నిలవాలని సూచించారు. అంబేద్కర్ జిల్లాలో పర్యటించిన పవన్



రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారికి భరోసా ఇచ్చేలా స్పష్టమైన హామీలిచ్చారు. శంకరగుప్తం డ్రైనుతో తాగునీటి జలాలు ఉప్పుమయంగా మారాయని రైతులు పవన్ దృష్టికి తీసుకువెళ్లారు. డ్రైన్ ఆధునికీకరణకు రూ.4 కోట్లు అవసరమని పవన్ తెలిపారు. జిల్లాలని రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టిలో పెడతానని పవన్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఆధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. డిసెంబరు రెండో వారంలో రైతన్నలతో మరోసారి సమావేశమవుతానని పవన్ ధైర్యం చెప్పారు. ఇక సర్వీసు రూల్స్ లేకుండా సచివాలయం ఉద్యోగుల విషయంలో గత ప్రభుత్వం పనిచేసిందని ఆక్షేపించారు. ప్రజలను మభ్య పెట్టడానికి తాను రాలేదని చెప్పారు. కాగా, సీఎంలా తన దగ్గర డబ్బులు లేవని, రైతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పవన్ చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. %ూశ్రీంశీ =ము౹% – భయంకర నరకంలో వెలిగిన వీరగాథలు: ముంబయి 26/11 దాడులకు 17 ఏళ్లు! ఇక సమస్యకు ప్రధాన కారణంగా శంకరగుప్తం డ్రైన్ పై పవన్ భావిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు సరిగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టేశారని నిలదీశారు. డిసెంబరు రెండో వారంలో ఇదే సమస్యపై రైతులతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన కోసం యాక్షన్ ప్లాన్ ప్రారంభించాలని అధికారులకు పవన్ ఆదేశించారు.

# పండగ ప్రయాణం భారం..

## హైదరాబాద్-విశాఖ బస్సు టికెట్ రూ.7000

**నవంబర్ 26 ప్రజావినికిడి,**
సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారికి ప్రైవేట్ ట్రావెల్స్ చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో టికెట్లు ఇప్పటికే పూర్తిగా నిండిపోవడంతో ప్రైవేటు ఆపరేటర్లు ఇదే అదునుగా ఛార్జీలను భారీగా పెంచేశారు. కొన్ని మార్గాల్లో విమాన టికెట్ ధరలను మించి బస్సు చార్జీలు ఉండటం ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. సంక్రాంతి పండగ జనవరి 13, 14 తేదీల్లో రానుండగా దానికి ముందు వారాంతం కలిసి రావడంతో జనవరి 9, 10 తేదీల్లో ప్రయాణాలకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడింది. ఈ అవకాశాన్ని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం,




విజయవాడ, రాజమహేంద్రవరం వెళ్లే బస్సుల టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి.
హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో టికెట్ ధర సుమారు రూ.1,880 ఉండగా, ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో ఇదే ధర రూ.5,000 నుంచి రూ.6,999 వరకు పలుకుతోంది. ఆశ్చర్యకరంగా ఇదే మార్గంలో జనవరి 9న విమాన టికెట్ ధర సుమారు రూ.6,500 మాత్రమే ఉండటం గమనార్హం. అంటే బస్సు ప్రయాణం విమానం కంటే ఖరీదుగా మారింది. ఈ లెక్కన ఐదుగురు సభ్యులున్న ఒక కుటుంబం ప్రైవేట్ బస్సులో విశాఖపట్నం వెళ్లాలంటే కేవలం టికెట్లకే రూ.30,000 నుంచి రూ.35,000 వరకు ఖర్చు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ ఆపరేటర్లను ఆశ్రయించక తప్పడం లేదు. ఈ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# యూపీఎస్సీకి 100 ఏళ్లు...

## ఢిల్లీలో ఘనంగా ప్రారంభమైన శతవార్షికోత్సవ వేడుకలు

**నవంబర్ 26 ప్రజావినికిడి,):**దేశంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు అత్యున్నత ప్రామాణికంగా నిలిచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఖూూజ%) వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో శతవార్షికోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ప్రారంభోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కీలక సదస్సులో యూపీఎస్సీ ప్రస్తుత ఛైర్మన్, సభ్యులతో పాటు అన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులు, మాజీ ఉన్నతాధికారులు,




నిపుణులు పాల్గొంటున్నారు. ఈ వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా, దేశవ్యాప్తంగా నియామక ప్రక్రియలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ముఖ్యంగా, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను సామాన్యులకు మరింత చేరువ చేసేలా సరళమైన, పారదర్శకమైన, జవాబుదారీతనం గల విధానాలను రూపొందించడంపై ఈ సమావేశాల్లో లోతుగా చర్చిస్తున్నారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా పరీక్షా విధానాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఆధునిక సాంకేతిక సవాళ్లపైనా ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలను నియామక ప్రక్రియలో ఎలా వినియోగించుకోవాలి, ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలనే విషయాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. సుపరిపాలన, నైతిక విలువలతో కూడిన సర్వీసుల లక్ష్యంగా ఈ సదస్సు ముందుకు సాగుతోంది.

# సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

అమరావతి, **నవంబర్ 26 ప్రజావినికిడి,**రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరకూ అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ.3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.

# అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

హైదరాబాద్, **నవంబర్ 26 ప్రజావినికిడి,**
భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.
..

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

## పశ్చిమ -వాయువ్య దిశగా పయనం

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

హైదరాబాద్,**నవంబర్ 26 ప్రజావినికిడి,** తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 %-% డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

# చిత్తుగా ఓడిన టీమిండియా..

- సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన దక్షిణాఫ్రికా
- రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం
- 140 పరుగులకే కుప్పకూలిన భారత్
- 408 పరుగుల భారీ తేడాతో గెలుపు

భారత క్రికెట్ జట్టుకు టెస్టుల్లో మరో ఘోర ఓటమి ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 0-3తో వైట్ వాష్ అయిన భారత జట్టు.. సరిగ్గా ఏడాది తర్వాత మరోసారి వైట్ వాష్ అయ్యింది. అయితే ఈసారి సౌతాఫ్రికా చేతిలో.. రెండో టెస్టులో ఘోరంగా ఓడింది. ఏకంగా 408 పరుగు తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0తో దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. కాగా భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే చివరి రోజంతా క్రీజులో నిలవాల్సిన పరిస్థితిలో.. ఓవర్ నైట్ స్కోరు 27/2 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను భారత్ కొనసాగించింది. అయితే మరో 113 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. యశస్వి జైస్వాల్ (13), సాయి సుదర్శన్ (14), వాషింగ్టన్ (16) లు మినహా మిగిలిన అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీశాడు. కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సేనురన్ ముత్తుసామిలు చెరో వికెట్ పడగొట్టారు. యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6), సాయి సుదర్శన్(14), కుల్దీప్ యాదవ్(5), ధ్రువ్ జురెల్(2), రిషభ్ పంత్(13), వాషింగ్టన్ సుందర్(16), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హర్మర్(6/37) ఆరు



వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. రెండో ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను కూడా చేయలేకపోయింది. రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమవ్వడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. మ్యాచ్ సంక్షిప్త స్కోరు..దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్-489 ఆలౌట్‌భారత తొలి ఇన్నింగ్స్-201 ఆలౌట్‌దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్-260 5 డిక్లేర్ భారత్ రెండో ఇన్నింగ్స్-140 ఆలౌట్

# కన్నీటి పర్యంతమైన రిషభ్ పంత్, గంభీర్!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మరో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా టీమిండియాకు అతిపెద్ద ఘోర పరాజయం ఇది. దాంతో సౌతాఫ్రికా ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ విజయాన్నందుకుంది .549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హర్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. టీమిండియా పరాజయం ఖాయమైన క్షణం తాత్కలిక కెప్టెన్ రిషభ్ పంత్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని రిషభ్ పంత్ ఆపుకునే ప్రయత్నం చేశాడు. కన్నీళ్లను తుడుచుకుంటూ కనిపించాడు. మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా తీవ్ర బాధలో కనిపించాడు. ఈ ఓటమిని ఈ ఇద్దరూ ఏ మాత్రం జీర్ణించుకోలేకపోయారు. ఈ




ఇద్దరూ బాధపడుతూ ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో రిషభ్ పంత్ భావోద్వేగంగానే మాట్లాడాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోవడంతోనే ఓటమిపాలయ్యామని చెప్పాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవుతామని తెలిపాడు. మరోవైపు గౌతమ్ గంభీర్ ఈ ఓటమికి తనతో సహా జట్టులోని ప్రతీ ఒక్కరు నిందలు పడాల్సిం దేనని అభిప్రాయపడ్డాడు. హెడ్ కోచ్‌గా తన భవితవ్యాన్ని బీసీసీఐ నిర్ణయిస్తుందని చెప్పాడు. జట్టు కంటే ఎవరూ ఎక్కువ కాదని తాను తరుచూ చెబుతూ ఉంటానని గుర్తు చేశాడు. అయితే తన హయాంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా టెస్ట్ సిరీస్ సమం చేసుకుందని తెలిపాడు.

# ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్
- ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది.షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు.ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా




చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు.పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళ్లు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు.రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది (వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరా? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాల ని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరఫున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

- జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి
- మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్

జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది.93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది.మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది.సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం



చేసుకోలేకపోయాం. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవ్వాలి. సొంతగడ్డపై ఆడినా.. విదేశాల్లో ఆడినా.. క్రికెట్ ఎప్పుడూ ఆటగాళ్ల నుంచి పట్టుదల, ప్రయత్నాన్ని డిమాండ్ చేస్తుంది. బ్యాటింగ్ విభాగం సమష్టిగా విఫలమైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఈ సిరీస్‌లో మాకు ఉన్న ఏకైక సానుకూల అంశం ఏంటంటే.. మా సొంత ప్రణాళికపై ఫోకస్ పెట్టడం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

# పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్

సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతు న్నారు. ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా.. సౌతాఫ్రికా రెండో స్థానంలో



నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందున్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌లపై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు.టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునపటి ఫలితా న్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది.ఈ సుదీర్ఘ విరామాన్ని టీమిండియా టెస్ట్ టీమ్ బలోపే తానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సొంతగడ్డపై పిచ్‌ల తయారి విధానంపై పునరాలోచన చేయాల్సి ఉంది. 2027లో సొంతగడ్డపై టీమిండియా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడనుంది.

# లైకాతో వివాదం..

## నటుడు విశాల్‌కు కోర్టులో చుక్కెదురు



ప్రముఖ తమిళ నటుడు విశాల్‌కు మద్రాసు హైకోర్టులో పాక్షిక ఊరట లభించింది. అదే సమయంలో న్యాయస్థానం నుంచి ఓ తీవ్రమైన ప్రశ్న కూడా ఎదురైంది. లైకా ప్రొడక్షన్స్‌కు చెల్లించాల్సిన రుణ వివాదంలో విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించేందుకు సిద్ధమేనా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ కోసం ఫైనాన్షియర్ అన్బుచెళియన్ నుంచి తీసుకున్న రూ. 21.29 కోట్ల రుణాన్ని లైకా సంస్థ చెల్లించింది. ఆ మొత్తం తిరిగి ఇచ్చే వరకు విశాల్ తన సినిమాల హక్కులను లైకాకు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అయితే విశాల్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి సినిమాలు విడుదల చేశారని లైకా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో 30 శాతం వడ్డీతో అసలు చెల్లించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ విశాల్ అప్పీల్ చేశారు.సోమవారం ఈ అప్పీల్‌పై జస్టిస్ ఎస్‌ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ ముహమ్మద్ షఫీక్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాల్ తరఫు న్యాయవాది వాదిస్తూ 30 శాతం వడ్డీ చట్టవిరుద్ధమని, వడ్డీనే రూ. 40 కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. లైకా చెబుతున్నట్లు విశాల్ ధనవంతుడు కాదని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తులు "అయితే విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమంటారా?" అని ప్రశ్నించారు. 30 శాతం వడ్డీని దోపిడీగా అభివర్ణించిన ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించింది. అయితే, రూ. 10 కోట్లను కోర్టులో డిపాజిట్ చేయాలని విశాల్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం..

## ఐక్యరాజ్యసమితితో కీలక భాగస్వామ్యం



ప్రముఖ సినీ నటి సమంత మహిళలపై పెరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకొచ్చారు. ఈ బృహత్కార్యం కోసం ఆమె ఐక్యరాజ్యసమితికి చెందిన 'యూఎన్ విమెన్ ఇండియా'తో చేతులు కలిపారు. ఆన్‌లైన్ వేదికగా మహిళలపై జరుగుతున్న హింసను అంతం చేయడమే లక్ష్యంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు జరిగే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటున్నట్లు సమంత ఇంతకు ముందే స్వయంగా వెల్లడించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తనకున్న 37 మిలియన్ల ఫాలోవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను పంచుకున్నారు. "సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్స్, ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫొటోల వంటి అనేక రూపాల్లో మహిళలు హింసకు గురవుతున్నారు. ఒకప్పుడు ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరాయి. ఇది మానసికంగా కుంగదీస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని తెలిపారు.

మహిళల్లో ఈ అంశంపై అవగాహన పెంచడమే ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సమంత స్పష్టం చేశారు. ఆన్‌లైన్ హింసను అరికట్టడానికి మరింత బలమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సమంత పేర్కొన్నారు.

## బాలయ్య-గోపీచంద్ మలినేని సినిమా షురూ..

# యోధుడిగా నటసింహం




డిసెంబర్ మూడో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. 'వీర సింహా రెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ సినిమాకు 'ఎన్‌బీకే 111' అనే వర్కింగ్ టైటిల్ ఖరారు చేశారు. సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకులు బోయపాటి శ్రీను, బాబి కొల్లి, బుచ్చిబాబు, నిర్మాత కేఎస్ రామారావు తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ చిత్రాన్ని భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. గోపీచంద్ మలినేని ఈ సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీ రామరాజ్యం' చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం 'అఖండ 2' ప్రచార కార్యక్రమాల్లో ఉన్న బాలయ్య, డిసెంబర్ మూడో వారం నుంచి 'ఎన్‌బీకే 111' రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న

# 'ఆంధ్రా కింగ్ తాలూకా'




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో వస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రానికి సర్టిఫికెట్ వచ్చింది. అందరూ చూడదగ్గ సినిమా. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్. బుకింగ్స్ ఇప్పుడు ఓపెన్ అయ్యాయి" అని పోస్ట్ చేసింది.

ఈ సినిమాపై రామ్ పోతినేని భారీ అంచనాలు పెట్టుకున్నారు. నటుడిగానే కాకుండా ఈ చిత్రంతో ఆయన గేయ రచయితగా కూడా అరంగేట్రం చేస్తున్నారు. 'నువ్వుంటే చాలే' అనే పాటకు రామ్ స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్-మెర్విన్ ద్వయం స్వరపరిచిన ఈ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఆలపించడం విశేషం.ఒక అభిమాని (సాగర్) బయోపిక్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఓ ప్రముఖ నటుడు (సూర్య కుమార్) పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# జీడీ నాయుడు బయోపిక్...

## షూటింగ్ కు హెూండా గోల్డ్‌వింగ్ బైక్ పై వచ్చిన మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ ప్రస్తుతం ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'జీడీఎన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. భారతీయ పారిశ్రామిక మార్గదర్శకుడు, సాంకేతిక రూపకర్త గోపాలస్వామి దొరైస్వామి నాయుడు (జీడీ నాయుడు) జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ విదేశాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మాధవన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు షూటింగ్ విశేషాలను పంచుకుంటూ వారిలో ఆసక్తిని పెంచుతున్నారు.తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేశారు. ఆ వీడియోలో మాధవన్, అత్యంత ఆధునికమైన హెూండా గోల్డ్‌వింగ్ స్పోర్ట్స్ టూరింగ్ బైక్‌పై షూటింగ్ లొకేషన్‌కు రావడం చూడొచ్చు. బైక్ ఆపిన తర్వాత, "జీడీ నాయుడు గారి సినిమా షూటింగ్‌కు రావడానికి ఇదే అత్యుత్తమ మార్గం. మీరేమంటారు?" అని నవ్వుతూ ప్రశ్నించి, అక్కడి నుంచి ముందుకు సాగిపోయారు. ఈ వీడియోకిఅనే క్యాప్షన్ జోడించి, తన సంతోషాన్ని ఎమోజీల రూపంలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గత అక్టోబర్‌లో చిత్ర బృందం ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ టీజర్‌లో జీడీ నాయుడు పాత్రలోకి మాధవన్ పూర్తిగా పరకాయ ప్రవేశం చేసినట్లు కనిపించారు. తన వర్క్‌షాప్‌లో తీవ్రంగా పనిచేస్తున్న శాస్త్రవేత్తగా ఆయన కనిపించారు. మొదట వెల్డింగ్ షీల్డ్‌తో ముఖం కప్పి ఉన్నా, ఆ తర్వాత దాన్ని తొలగించగా, కళ్లజోడుతో వయసు మళ్లిన గంభీరమైన అవతారంలో దర్శనమిచ్చారు. 'భారతదేశపు ఎడిసన్'గా పేరుగాంచిన జీడీ నాయుడు పాత్రలో ఆయన మేకోవర్ అద్భుతంగా ఉందని ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ టీజర్‌ను పంచుకుంటూ, "జీడీ నాయుడు స్ఫూర్తి అధికారికంగా ఆవిష్కరించబడింది. అసమానమైన దార్శనికత, ఉన్నతమైన ఆశయం, దృఢమైన సంకల్పం ఉన్న ఒక వ్యక్తికథ ఇది" అని మాధవన్ పేర్కొన్నారు.'జీడీఎన్' చిత్రం కోయంబత్తూరుకు చెందిన స్వయంకృషితో ఎదిగిన ఇంజనీర్, ఆవిష్కర్త, పారిశ్రామికవేత్త అయిన గోపాలస్వామి దొరైస్వామి నాయుడు జీవితాన్ని కళ్లకు కడుతుంది. దేశంలో మొట్టమొదటి స్వదేశీ ఎలక్ట్రిక్ మోటారును అభివృద్ధి చేసి భారతీయ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత ఆయనది. పెట్రోల్ ఇంజన్లు, టికెట్ మెషీన్లు, వ్యవసాయ పరికరాలు వంటి మరెన్నో ఆవిష్కరణలు ఆయన చేశారు.

# ప్రభాస్ సినిమాలో రెండు సీన్లే అనుకున్నా

## హీరోయిన్ మాళవిక మోహనన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ చిత్రంలో తన పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం ఉండదనే అభిప్రాయం ఉందని, తాను కూడా మొదట అలాగే అనుకున్నానని ఆమె తెలిపారు."ది రాజా సాబ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నాను. స్టార్ హీరో సినిమాలో అవకాశం అనగానే, రెండు పాటలు, నాలుగైదు సన్నివేశాలకే పరిమితం అనుకున్నాను. కానీ ఆ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఈ సినిమాలో నాకు మంచి ప్రాధాన్యమున్న పాత్ర లభించింది. ఒక కథానాయికకు, అది కూడా తొలి తెలుగు సినిమాలోనే ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా గొప్ప విషయం" అని మాళవిక వివరించారు.ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, దీని కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని ఆమె అన్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఇతర కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రభాస్, మాళవిక మధ్య రొమాంటిక్ సన్నివేశాలతో పాటు కొన్ని భయానక అంశాలు కూడా ఉన్నట్లు సమాచారం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613